# టీ-మీడియా
మెయిన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 164
పేజీలు : 3

శుక్రవారం 09 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## ఏసీబీకి చిక్కిన కేయూ ఎస్సై

**టీ మీడియా,జనవరి 8, వరంగల్:**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ ఏడాది తొలి ఏసీబీ కేసు నమోదైంది. కాకతీయ యూనివర్సిటీ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ రూ.15వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. పేకాట కేసులో నిందితుడి నుంచి రూ. 15 వేల నగదును పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న టిఫిన్ షాపులో తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.



## గుండాల వ్యవహరిస్తున్న అమెరికా

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**టి మీడియా, జనవరి8, అచ్చంపేట :**
అమెరికా రాజ్యం ప్రపంచానికి గుండాలావ్యవహరిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. వెనిజులా దేశంలో నిల్వ ఉన్న ఆయిల్, చమురులపై కన్నేసిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా దేశ అధ్యక్షున్ని అరెస్టు చేసి బంధించడాన్ని వివిధ దేశాలు ఖండిస్తు న్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ నోరు మెదపడం లేదని ఆరోపించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీపీఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వెనిజులా అధ్యక్షున్ని అరెస్టు చేసి బంధించడం సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పేదలు, కూలీలు ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యల పైన చర్చ జరగలేదని, ఎమ్మెల్యేలు ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకున్నారని ఆరోపించారు. వ్యవసాయ రైతులకు రూ.12 వేలు, మహిళలకు రూ. 2,500, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ , కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యల పైన ఉద్యమాలు, పోరాటాలు చేయాలని జిల్లా కమిటీలకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, దేశ్యా నాయక్, శంకర్ నాయక్, మల్లేష్, సైదులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# మొదటి విడత
# బాలికలకు యంగ్ ఇండియా స్కూల్స్

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**టీ మీడియా,జనవరి 8, హైదరాబాద్ బ్యూరో :**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మొదటి విడతలో పూర్తయ్యే వాటిలో ఎక్కువగా బాలికలకు కేటాయించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రానున్న మూడేళ్లలో ప్రతి నియోజకవర్గంలోనూ బాలురు, బాలికలకు ఒకొక్కటి చొప్పున వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టంగా చెప్పారు.విద్యా శాఖకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఒకటవ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఆధునిక అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులపై సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రస్తుతం బాలికలకు కేటాయించిన నియోజకవర్గంలో మరో విడలో బాలురకు కేటాయించాలి. ఈ స్కూళ్లలో సోలార్ కిచెన్ల నిర్మాణాలను పీఎం కుసుమ్ లో చేపట్టే అవకాశాలను పరిశీలించాలి. వీటి నిర్మాణాలకు సంబంధించి బిల్లులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలి గ్రేట హైదరాబాద్ పరిధిలో 23 నూతన పాంశాల భవనాలు నిర్మాణాలు వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి రావాలి.



బాచుపల్లి పాఠశాలకు ప్రస్తుతం ఉన్న స్థలం సమీపంలో ఒకటిన్నర ఎకరాన్ని ఆ పాఠశాల నిర్మాణానికి కేటాయించాలి. ప్రస్తుత, భవిష్య అవసరాలకు తనట్లు ఒకటి నుంచి పదో తరగతి వరకు సిలబస్ మార్పుపై కసత్తును వెంటఅబశ్రీశ్రీనే ప్రారంభించాలి. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం పనులు వేగవంతం చేయాలి. పాలిటెక్నిక్ కళాశాలల్లో నూతన కోర్సులు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు టాటా టెక్నాలస్‌తో ఒప్పందం చేసుకున్నందున దానిని త్వరగా అమలయ్యేలా చూడాలి. పాలిటెక్నిక్ కళాశాలలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి కచ్చితంగా ఉద్యోగం లభించేలా సిలబ్, బోధన అందించాలి. ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాంశాలలో స్వచ్ఛంద సంస్థల ద్వారా అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని తెలంగాణవ్యాప్తంగా అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తగినంత స్థలం, అవసరమైన మద్దతు అందజేస్తే పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయగలమని సమావేశంలో పాల్గొన్న అక్షయపాత్ర ప్రఅబశ్రీశ్రీతినిధులు తెలియజేశారు. ప్రతి రెండు నియోజకవర్గాలకు ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేసి అందరికీ సకాలంలో భోజనం అందేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలం కేటాయింపు లేదా 99 సంవత్సరాలకు లీజు తీసుకునే అంశంపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడి త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారికి సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు గారు, పి. సుదర్శన్ రెడ్డి గారు, వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు ఉన్నతాధికారులు, ఉన్నతవిద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్ మొలుగరం గారు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ఎల్.వి.ఎస్.ఎస్.సుబ్బారావు తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# లాజిస్టిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు

- ఏపీ క్యాబినెట్‌లో కీలక నిర్ణయాలు
- 35కు పైగా అజెండా అంశాలకు ఆమోదం

**టీ మీడియా, జనవరి 8, అమరావతీ బ్యూరో :**
దాదాపు 35కు పైగా అజెండా అంశాలను ఆమోదించేందుకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. ఏపీ లాజిస్టిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. ఎంఎస్ఎంఈ పరిధిలో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఆమోదించినట్లు సమాచారం. దాదాపు రూ. 200 కోట్లతో 45 ఎంఎస్ఎంఈ కామన్ ఫెసిలిటీ కేంద్రాల ద్వారా వచ్చే 5 ఏళ్లలో 500 మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అమలు కానుంది.రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో తీసుకున్న నిర్ణయాలను క్యాబినెట్?లో ఆమోదించారు. బార్లలో అదనపు రీటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఉపసంహరణపై మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రువరీలు ఏర్పాటుకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జల్‌జీవన్ ద్వారా నీటి సరఫరాకు రూ.5 వేల కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

పాఠశాల కిట్‌లు పంపిణీకి రూ. 944.53 కోట్లు : శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆమోదం తెలపనున్నారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల కిట్‌లు పంపిణీకి 944.53 కోట్ల రూపాయల పరిపాలన అనుమతులకు ఆమోదించనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సంప్రదాయేతర ఇంధన, విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుకు ఆమోదించనున్నట్లు సమాచారం. సీఆర్డీయే అథరిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది. వివిధ సంస్థల భూకేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది.మరో రూ.19,391 కోట్ల పెట్టుబడులు : రాష్ట్రంలో మరో రూ.19,391 కోట్ల పెట్టుబడుల ద్వారా 11,753 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనాలకు నేడు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులకు సంబంధించి మొత్తంగా 14 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. అమరావతిలో కృష్ణా తీరంలో మెరీనా ప్రాజెక్టు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం లభించనున్నట్లు సమాచారం.సి ఆర్ డిఎ లో 2015లో జీవో నెంబర్ 81 ద్వారా మంజూరు చేసిన 754 పోస్టుల ర్యాటిఫికేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. వాటిలో కొన్ని పోస్టుల్ని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా, కొన్ని పోస్టుల్ని డిప్యుటేషన్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించుకునేందుకు ప్రభుత్వం అప్పుడే వెసులుబాటు కల్పించింది. రాజధానికి భూములిచ్చిన రైతులకు కేటాయించిన వాణిజ్య స్థలాల్లో వీధిశూల ఉన్నవాటికి బదులు వేరే స్థలాల్ని కేటాయించే ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదం తెలపనుంది. పలు సంస్థలకు భూ కేటాయింపులతో పాటు ఇతర కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం లభించనుంది.



## వైసీపీ హయాంలో ఎయిర్ పోర్టు పనులు

- చంద్రబాబు క్రెడిట్ చోరీ కోసంపడరాని పాట్లు
- మాజీ సీఎం వైఎస్ జగన్



**టి మీడియా, జనవరి8, తాడేపల్లి :**
భోగాపురం ఎయిర్?పోర్టు పేరుతో క్రెడిట్ చోరీ.. మా హయాంలోనే వేగంగా పనులు జరిగాయి భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలో క్రెడిట్ చోరీ చేయటం చంద్రబాబు కోసం పడరాని పాట్లు పడుతున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పేరుతో పెద్ద ఎత్తున భూ దోపిడికి ప్లాన్ చేసినచంద్రబాబు.. 15 వేల ఎకరాల భూమి కావాలన్నారు.. దీనికి వ్యతిరేకంగా 130 కేసులు వేశారు.. మేం వచ్చాక 2,700 ఎకరాలకు కుదించి పనులు మొదలు పెట్టాం.. 2,200 ఎయిర్ పోర్టుకు.. ఎయిరో సిటీకి 500 ఎకరాలు కేటాయించామని తెలిపారు. మేం వచ్చాక కోర్టు కేసులు మొత్తం క్లియర్ చేశాం.. మూడు గ్రామాల్లో 400 కుటుంబాలు తరలించి కాలనీ కట్టాం.. ఆ రోజుల్లో విమానయాన మంత్రిగా అశోక్ గజపతి రాజు ఉన్నారు, చంద్రబాబు ఒక్క అనుమతి కూడా తెచ్చుకోలేక పోయారు.. మేం వచ్చాక కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి వెంట పడ్డాం.. నేను స్వయంగా వెళ్ళి ప్రధానిని అనేక సార్లు కలిసి వినతి పత్రం ఇచ్చానని జగన్ వెల్లడించారు కావాల్సిన అనుమతులు మొత్తం మేమే తెచ్చాం అని జగన్ పేర్కొన్నారు. ప్రతీ పని మా హయంలోనే జరిగింది.. రోడ్లు, నీళ్లు, కరెంట్ కు కూడా మేమే నిధులు ఇచ్చాం.. కోవిడ్ లాంటి పరిస్థితుల్లో కూడా మేం ఫోకస్ చేసాం కాబట్టే శంకుస్థాపన చేశాం.. అప్పుడే చెప్పా 2026లో ఫస్ట్ ఫ్లైట్ ఎగురుతుంది అని.. వైజాగ్ నుంచి

మిగతా 3లో..

## రోడ్డు ప్రమాదం

- నలుగురు విద్యార్థులు మృతి

**టి మీడియా, జనవరి8,రంగారెడ్డి :**
జిల్లా మొకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మీర్జాగూడ సమీపంలో ఎకో స్పోర్ట్స్ కారు అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువతికి తీవ్ర గాయాలు కావడంతో ఆమెను పోలీసులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. కోకాపేట్‌లో బర్త్‌డే పార్టీ ముగించుకుని, ఒక స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైనవారు ఐబీఎస్ కాలేజీకి చెందిన విద్యార్థులుగా గుర్తించారు. ఈ ఘటనలో నిఖిల్, సూర్య తేజ, సుమంత్, రోహిత్ అనే నలుగురు స్నేహితులు మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా ధ్వంసమైంది. నాని లైనప్‌లో మరో క్రేజీ మూవీ..? పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్య తేజ బీబీఏ రెండో సంవత్సరం, సుమిత్ బీబీఏ మూడో సంవత్సరం, శ్రీ నిఖిల్ బీబీఏ మూడో సంవత్సరం చదువుతున్నారు. రోహిత్ ఎంజీఐటీ విద్యార్థిగా గుర్తించారు. గాయపడిన నక్షత్ర బీబీఏ మూడో సంవత్సరం విద్యార్థిని. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోంది.



# కొకైన్‌తో పట్టుబడ్డ భారతీయులు

- లక్ష మందికిపైగా చంపేంత ప్రమాదకరం

**టి మీడియా, జనవరి8, ఢిల్లీ బ్యూరో :**
అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో భారీ డ్రగ్స్ రవాణా బయటపడింది. ఇండియానా స్టేట్ పోలీస్ అధికారులు సాధారణ ట్రాఫిక్ తనిఖీల్లో భాగంగా ఆపిన ఓ లారీ నుంచి సుమారు 309 పౌండ్ల (140 కిలోల) కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు 7 మిలియన్ డాలర్లుగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో భారతీయ2లైన ఇద్దరు ట్రక్ డ్రైవర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టైన వారు కాలిఫోర్నియాకు చెందిన గుర్‌ప్రీత్ సింగ్ (25), జస్వీర్ సింగ్ (30). వీరిద్దరూ భారతీయ మూలాలు కలవారని అమెరికా అధికారులు తెలిపారు. ఫాక్స్59 టీవీ ఛానల్ కథనం ప్రకారం.. ఇండియానాలోని పుట్నమ్ కౌంటీలో ఇంటర్‌స్టేట్-70 రహదారిపై లారీని ఆపి తనిఖీ చేయగా ఈ భారీ డ్రగ్స్ దొరికాయిలారీ డ్రైవింగ్‌లో అనుమానాస్పదంగా లైన్ తప్పుతూ నడపడం, వాహనంలో సాంకేతిక లోపాలు కనిపించడంతో తనిఖీలు చేపట్టారు. తొలుత వాహనం ఖాళీగా ఉందని డ్రైవర్లు చెప్పినా, డ్రగ్స్ స్నిఫర్ డాగ్ హెచ్చరిక ఇవ్వడంతో పూర్తిగా తనిఖీ చేశారు. లారీ స్లీపర్ బెర్త్‌లో దుప్పటితో కప్పిన కార్డ్‌బోర్డ్ బాక్సుల్లో కొకైన్‌ను దాచి ఉంచినట్లు గుర్తించారు. అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ శాఖ వివరాల ప్రకారం.. ఈ ఇద్దరూ అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించారు. గుర్‌ప్రీత్ సింగ్ 2023లో, జస్వీర్ సింగ్ 2017లో అక్రమంగా అమెరికాలోకి వచ్చారు. జస్వీర్ సింగ్‌పై గతంలో దొంగతనానికి సంబంధించిన కేసు కూడా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరిపైనా ×జజు డిపోర్టేషన్ హోల్డ్ విధించారు.: పరిశ్రమల పేరుతో చంద్రబాబు చేసేవన్నీ స్కాములే..స్వాధీనం చేసుకున్న కొకైన్ పరిమాణం లక్ష 13 వేల మందికిపైగా అమెరికన్ల ప్రాణాలు తీసేంత ప్రమాదకరమని డి హెచ్ ఎస్ పేర్కొంది. ఈ ఘటన అక్రమ వలసలు, కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్సులు, ఫెడరల్‌ఉస్టేట్ ప్రభుత్వాల మధ్య విధాన విభేదాలపై పెద్ద చర్చకు దారితీసింది. కాలిఫోర్నియా ప్రభుత్వం జారీ చేసిన ట్రక్ డ్రైవింగ్ లైసెన్సులపై కూడా వివాదం చెలరేగింది. అక్రమ వలసదారులకు వేల సంఖ్యలో లైసెన్సులు ఇచ్చినట్లు ఆడిట్‌లో తేలడంతో, కాలిఫోర్నియాకు ఇవ్వాల్సిన 160 మిలియన్ డాలర్ల ఫెడరల్ నిధులను అమెరికా రవాణా శాఖ నిలిపివేసింది. మరోవైపు.. ఇండియానా గవర్నర్ మైక్ బ్రౌన్ ఈ ఆపరేషన్‌ను ప్రశంసిస్తూ, డ్రగ్స్ రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రధాన రహదారుల ద్వారా జరుగుతున్న మత్తు పదార్థాల రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



## మమతా బెనర్జీ కీలక ఫైల్స్ తొలగించారు

### హైకోర్టుకు ఈడీ

**టి మీడియా, జనవరి8, కోల్‌కతా :**
పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు ముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోల్‌కతాలో ఐ-ప్యాక్ కార్యాలయం, ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ ఇంట్లో సోదాలు నిర్వహించడం సంచలనంగా మారింది. ఈ సోదాలు జరుగుతున్న సమయంలో సీఎం మమతా బెనర్జీ హుటాహుటిన ఘటనా స్థలానికి రావడం, ఐ ప్యాక్ ఆఫీసుల నుంచి కీలకమైన కొన్ని ఫైళ్లను తీసుకెళ్లడం వివాదాన్ని మరింత పెంచింది. ఈ పరిణామాలపై ఈడీ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. మమతా బెనర్జీ ప్రతీక్ జైన్ ఇంటి నుంచి ఒక ల్యాప్‌టాప్, అతడి ఫోన్, పలు పత్రాలు తీసుకెళ్లారని ఈడీ ఆరోపించింది. సీఎం దర్యాప్తుకు

మిగతా 3లో..





## మేడారం జాతరకు వస్తాను

- మంత్రులకు తెలిపిన కేసీఆర్
- ఆహ్వానించిన సీతక్క, కొండా సురేఖ

**టి మీడియా, జనవరి8, ఎర్రవెల్లి:**
ఈ నెలలో ప్రారంభమయ్యే మేడారం సమ్మక్కఉసారలమ్మ మహా జాతరకు రావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వ తరఫున మంత్రులు సీతక్క, కొండా సురేఖలు ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మంత్రులను కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. జాతర ఆహ్వాన పత్రికను మంత్రులు కేసీఆర్?కు అందజేశారు. తమ ఇంటికి వచ్చిన మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ స్వాగతం పలికారు. కేసీఆర్ఉశోభ దంపతులు పసుపు, కుంకుమ, వస్త్రాలు, తలంబ్రాలతో సంప్రదాయ రీతిలో మంత్రులను సత్కరించారు. వారు అందించిన తేనేటి విందును స్వీకరించిన మంత్రులు కొద్దిసేపు పరస్పర యోగక్షమాలు తెలుసుకుని హైదరాబాద్‌కు బయలుదేరారు.

**జాతరకు వస్తానని చెప్పారు**
కేసీఆర్?ను కలిసిన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలుగా పుట్టిన సమ్మక్కఉసారలమ్మలు ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసి జాతరగా ఖ్యాతి పొందారని పేర్కొన్నారు. ప్రాంతాలు, రాజకీయాలకు

మిగతా 3లో..

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా

**• కేంద్ర మంత్రి బండి సంజయ్**



**టి మీడియా, జనవరి8,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తాజాగా ఆయన ఇరిగేషన్ అంశంపై మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగాఅబర్రీర్రీ పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. మేము నది జలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగాఅబర్రీర్రీ ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదు..? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనరా వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తున్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు..పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. "కృష్ణా నది మీ జాగీరా అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టి ఎం సి లు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు. తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం చేసింది కేసీఆరే ఈ విషయాన్ని నేనే బయట పెట్టాను.. వెంటనే నేను అన్నది తప్పు అన్నారు కేసీఆరే ఆంధ్ర వాళ్ళతో కమిట్ అయ్యి.. ఇక్కడ ఉల్టా డైలాగులు కొట్టారు. కాళేశ్వరం అని రూ. లక్ష కోట్లు మింగి కూలేశ్వరం కట్టారు. రెండవ దఫాలో కృష్ణా మీద కన్నేసి.. పాలమూరు రంగారెడ్డి కి సిద్ధమయ్యారు. రూ. 80వేల కోట్ల అంచనాతో మొదలు పెట్టి రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశారు. ఇరవై ఏడువేల కోట్లు పెడితే చుక్క నీరు రాలేదు. లిఫ్ట్‌లు రిజర్వాయర్ల కోసం రూ. 80 వేల కోట్లు అని.. ఓ అంచనా లేకుండా రూ. లక్ష 50వేల కోట్లు ఖర్చు అయి ఉంటాయి అన్నారు. కృష్ణా జలాల విషయంలో 2016, 2020 లో రెండుసార్లు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. మొదటిసారి మిస్టేక్ అనుకుందారా రెండోసారి మీటింగ్ 2020 లో జరిగిందా అప్పుడైనా సరిదిద్దుకోవాలి కదా.. ఆ మీటింగ్ లో కూడా 299 టీఎంసీలకే ఒప్పుకున్నారు.. జగన్ ప్రగతి భవన్ కి వచ్చారు.. ఇద్దరూ కలిసిన విషయం ఫార్మాలిటీ అన్నారు.. ఆనాడు నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శించారు. వెంటనే బేసిన్లు లేవు భేషజాలు లేవు అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల జరుగుతుంటే ఆపలేదు. రోజా ఇంటికి పోయి రొయ్యల కూర చేపల పులుసు తిని వచ్చారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తా అని చెప్పి.. పెద్దన్న పాత్ర పోషిస్తా అన్నారు. కవిత కూడా ఆ రోజు పట్టుబట్టలు పెట్టారు. ఆరోజు జరిగిన సమావేశంలో ఏమి జరిగిందో కవిత బయటపెట్టాలి.. బీజేపీ అండ ఉంది. కవిత దావత్ వద్దన్నదని నాకు సమాచారం ఉందా ఇప్పుడు చెప్పాలా రోజా ఇంట్లో నాన్ వెజ్ తిని తిరుమల యాత్ర రద్దు చేసుకున్నారు. రాయలసీమ ఎత్తిపోతల విషయంలో అన్యాయాన్ని నిరసిస్తూ మేము ఇళ్లపై నల్లజెండాలు ఎగరవేశాం.." అని సంజయ్ వెల్లడించారు.



## రూ.2 కోట్ల విలువైన చైనా మంజా పట్టివేత

**• తగిలితే గొంతు తెగాల్సిందే**

**టి మీడియా, జనవరి8,హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ పరిధిలో చైనా మంజా విక్రయాలపై పోలీసులు దాడులు చేపట్టారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన పోలీసులు, విక్రయానికి సిద్ధంగా ఉంచిన దాదాపు రెండు కోట్ల రూపాయల విలువైన చైనా మంజాను స్వాధీనం చేసుకున్నారు. గత కొన్ని రోజులుగా చైనా మంజా వినియోగం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ఫిర్యాదులు పెరగడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి ప్రత్యేక దృష్టి సారించి ఈ తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక విచారణలో ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి ఆర్డర్ ఆధారంగా కొంతమంది దుకాణదారులు చైనా మంజాను తెప్పిస్తున్నట్లు వెల్లడైంది. ఇండస్ట్రియల్ అవసరాల కోసం తయారు చేసే ప్రత్యేక దారాన్ని మాంజాగా ఉపయోగిస్తూ యువకులు గాలిపటాలు ఎగురవేస్తున్నారని పోలీసులు గుర్తించారు. సాధారణ మాంజాతో పోలిస్తే తక్కువ ధరకు లభిస్తుండటంతో చైనా మంజా వాడకం పెద్ద ఎత్తున పెరిగిందని అధికారులు తెలిపారు. చైనా మంజా వల్ల పక్షులు, జంతువులు మాత్రమే కాకుండా ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు కూడా ప్రాణాపాయం పొంచి ఉందని పోలీసులు హెచ్చరించారు. చట్టవిరుద్ధంగా చైనా మంజా నిల్వ చేయడం, విక్రయించడం, వినియోగించడం నేరమని స్పష్టం చేసిన అధికారులు, ఈ తరహా కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. తగ్గేదేలే అన్న అనసూయ సడన్‌గా ఎందుకు తగ్గిపోయింది? శివాజీ విషయంలో రూట్ మార్చిన 'జబర్దస్త్ బ్యూటీ..బ్యాన్ చేసినా చైనా మాంజా అమ్మకాలు ఆగడం లేదు. ఎక్కడికక్కడ గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు జరుగుతున్నాయి. దీని కారణంగా ఇప్పటికే పలువురు మృతి చెందగా.. అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో చైనా మాంజా విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ పోలీసులు సూచిస్తున్నారు. దీని కారణంగా ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో వారు చాలా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో చైనా మాంజాల వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ పోలీసులు పలు సూచనలు చేస్తున్నారు. నగర ప్రజలు కూడా చైనా మంజా వాడకాన్ని నివారించడంలో సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## హై స్కూల్‌ని పరిశీలించిన సర్పంచ్

**టీ మీడియా,జనవరి 8, టేక్మాల్ ప్రతినిధి:**



టేక్మాల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థులతో, కలిసి మధ్యాహ్న భోజనం ఎలా ఉంది రుచికరమైన భోజనాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వడ్డించి విద్యార్థులతో మాట్లాడారు. టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ . మెనూ ప్రకారము భోజనాన్ని అందించాలని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు, చలి తీరువంగా ఉండడంవల్ల ఉదయం వేళ చన్నీళ్ళకు బదులు వేడి నీళ్లతో స్నానం చేయాలని విద్యార్థులకు తెలిపారు , కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ ఆశల సాగర్ , టౌన్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, అంబేష్, కాంతం, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టినరోజు

**• పెన్నులు నోటు బుక్కులు పండ్లు పంపిణీ**

**టి మీడియా జనవరి08 పెబ్బేరు**



గురువారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల అంగన్వాడి 1వ 2 వ సెంటర్లు స్కూలల్లో కేక్ కటింగ్ చేయడం జరిగింది విద్యార్థి విద్యార్థినిలకు పెన్నులు నోటుబుక్కులు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మున్సిపాలిటీ పదో వార్డులోని చెంచువాడ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తనయుడు యువ నాయకులు అక్కి మణిదీప్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామన్ గౌడ్ భాను ప్రకాష్ రెడ్డి రణధీర్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ మొదటి వార్డు ఇన్చార్జ్ వినయ్ తోమాలపల్లి అశోక్ మనీ గౌడ్, ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్లు టీచర్లు అంగన్వాడి 1 వ 2 వ సెంటర్ టీచర్లు ఆయాలు పెద్దలు యువకులు కాంగ్రెస్ నాయకులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మాండంగా విజయవంతం చేయడం జరిగింది.



## యువతకు క్రీడా పోటీలు ఆదర్శనీయం

**• మాజీ మంత్రి, హరీశ్ రావు**

**టీ మీడియా, జనవరి 8,మేడ్చల్:**

యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పేర్కొన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు మాజీ మంత్రి హరీశ్ రావును కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, యువతలో ఆత్మవిశ్వాసం, జట్టు భావన, ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలకు ప్రాధాన్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా సిజిఆర్ ట్రస్ట్ యువత కోసం క్రీడా పోటీలను నిర్వహించడం ఆదర్శనీయమని అభినందించారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. 12వ తేదీ కార్యక్రమానికి హాజరై విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిన్నారం వెంకటేష్ గౌడ్, కుమార్ గౌడ్,సంతోష్ రెడ్డి, ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## నిల్వలతో పాటు, సక్రమంగా నిర్వహణ

**• మేనేజర్‌లతో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల**

**టి మీడియా, జనవరి8, కరీంనగర్:**



జిల్లా బోమ్మకల్లు లోని ఆర్.యం.కార్యలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కరీంనగర్ రీజినల్ మేనేజర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు..ముందుగా గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు సలహాలు అందించారు..రావాల్సిన స్టోరేజ్ చార్జెస్ త్వరగా వసూలు చేయాలన్నారు..గోడౌన్ లలో నిల్వలతో పాటు వాటి నిర్వహణ సక్రమంగా జరగాలని ఆదేశించారు..నిల్వలపై ఎప్పటికప్పుడు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గిడ్డంగుల సంస్థ పై ప్రత్యేక దృష్టి సాధించారన్నారు..విధుల పట్ల నిర్లక్ష్య చేస్తే సహించేది లేదని హెచ్చరించారు..సమయపాలన పాటించని సిబ్బంది పట్ల తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..రాష్ట్రంలో రైతాంగానికి అవసరమైన గిడ్డంగులను సమకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో యండికోట్రాలక్ష్మ, జనరల్మేనేజర్వెంకటేశ్వర్లు, యస్.సి.శ్రీనివాస్, ఆర్.యం.శ్రీహారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ న్యాయవాదుల దీక్ష

**టీ మీడియా, జనవరి 8, పెద్దపల్లి:**




జిల్లా కోర్టు భవన నిర్మాణ స్థలం విషయంలో ప్రభుత్వ వైఖరిని పెద్దపల్లి న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తు,పట్టణంలోనే జిల్లా కోర్టును నిర్మించాలనే ఏకైక డిమాండ్‌తో గురువారం పెద్దపల్లి జిల్లా కోర్టు ముందు న్యాయవాదులు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు చింతలఫణి సత్యనారాయణ రెడ్డి,మల్లారెడ్డి రామిరెడ్డి,జూనియర్ న్యాయవాదులు అజయ్ క్రాంతి సింగ్,కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో జిల్లా కోర్టు నిర్మాణ కోసం కేటాయించిన స్థలం గుట్ట ప్రాంతంలో ఉన్నందునకక్ష దారులకు మాత్రమేకాదు, న్యాయమూర్తులసిబ్బందికి, న్యాయవాదులకు కూడా అసౌకర్యంగా ఉంటుందని వివరించారు.ఆ ప్రాంతంలో విపరీతంగా అడవి జంతువులు ఉంటాయని,రక్షణ పరంగా ఏమాత్రం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కోర్టు నిర్మాణ స్థలం గత నాలుగు సంవత్సరాలుగా వివాదాస్పదంగా ఉందని,ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావ ుపైఉందని స్పష్టం చేశారు. న్యాయవాదుల అభిష్టానికి వ్యతిరేకంగా పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో స్థలంకేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పెద్దపల్లిలో కావలసినంత ప్రభుత్వ స్థలం ?అందుబాటులో ఉందిని, అక్కడే కోర్టు నిర్మాణం జరగాలని డిమాండ్ చేశారు. తాము చేస్తున్న పోరాటం న్యాయవాదుల స్వార్థం గురించి కాదని,న్యాయం కోసం వచ్చే కక్షదారులను దృష్టిలో పెట్టుకొనే చేస్తున్నామని స్పష్టం చేశారు.కోర్టు నిర్మాణం అనేది వంద ఏళ్ల వరకు ఉండే పరిస్థితి కాబట్టి,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.బార్ కౌన్సిల్‌లో కూడా మెజారిటీ సభ్యులు పెద్దపల్లి లోనే కోర్టు ఉండాలని సూచన చేయడం జరిగిందని,ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే పట్టణంలో భూమిని కేటాయించాలని కోరారు.పెద్దపల్లి పట్టణంలోనే జిల్లా కోర్టు నిర్మించేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తదుపరి కార్యచరణలో భాగంగా అమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నామని న్యాయవాదులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు డివి.రమణారెడ్డి, తిరుపతిరావు,ఎస్ వి.రమాదేవి,శ్రీపతి సత్తయ్య,ఠాకూర్ హనుమాన్ సింగ్,నవీన్ ఉద్దండ,రెడ్డి శంకర్,కొండ బత్తుల ఆంజనేయులు,ఇమ్రాన్,వి.రమేష్, ఎస్.వెంకటేష్, బాబ్బీ, మౌటం శ్రీనివాస్, అసరి రమేష్, కావేటి సాయి,పి.శివ కుమార్, కే.శ్రవణ్ కుమార్, ఎస్.అశోక్, బి.గణేష్, నవీన్ సింగ్, టి.హరీష్, లవన్, బండి సురేష్, పొలవేనిసతీష్, పుట్టశ్రీకాంత్, కరుణాకర్, సాయి, శ్యాంబాబు ,శ్రీనాథరెడ్డి, ఝాన్సీ, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో

**• సాధన సమితి అధ్యక్షులు పరశురాం**

**టీ మీడియా,జనవరి 8,ధర్మారం:**



కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ,కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురాం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ డిమాండ్‌ను సాధించేందుకు మార్చి 5న ఢిల్లీలో 'దండోరా' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో పరశురాం మాట్లాడుతూ.. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీ సభ్యులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రంను కలిసి వినతిపత్రం అందజేసి కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ను ముద్రించేందుకు కృషి చేయాలని కొరమని తెలిపారు. అందించిన వినతిపత్రం పై వడ్డేపల్లి రామచంద్రం,వెంటనే స్పందించి ఆర్బీఐ గవర్నర్,కేంద్ర ఆర్థిక శాఖ వ్యవహారాల మంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు.ఈ లేఖ కాపీని తమ జాతీయ కమిటీకి మెయిల్,రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించారని,ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అంశంపై ఆర్థిక వ్యవహారాల శాఖ పరిశీలన చేసి,ఇది న్యాయమైన కోరికగా గుర్తించి,దీనిని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని పరశురాం డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అన్ని రాజకీయపార్టీలమంత్రులు, ఎంపీలు,ఎ మ్మెల్యేలు ఈ అంశాన్ని తక్షణమేఅమలుచేయాలని, ఇంతవరకు కరెన్సీపై అంబేద్కర్ ఫోటోముద్రించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ, మార్చి 5న ఢిల్లీలో 'దండోరా' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 2026న జరిగే అంబేద్కర్ జయంతోత్సవకార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని అమలు చేసే విధంగా మాట్లాడి సపోర్టు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధనసమితిజాతీయ ఉపాధ్యక్షులు బొల్లిస్వామి, ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడప్రియాంక తిరుపతి,కొత్తూరు మాజీ సర్పంచ్ మద్దెలనరసయ్య, నాయకులు సుంచు మల్లేశం,నేరువట్ల మహేందర్,నేరువట్ల రవి, బొల్లి నందయ్య, పుల్ల కొల్ల లింగమూర్తి, ఇరుగురాల రాజనర్సయ్య, బొల్లి రాజం, సంఘోమ్ రాజ్ కుమార్, తీగుట్ల ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైక్ సెట్ వితరణ

**టి మీడియా, జనవరి8, ముదిగొండ**



ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయులుగా పని చేసి, బదిలీపై వెళ్లినటువంటి హెచ్ఎం సిహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆర్.కృష్ణమూర్తి విద్యార్థులకు సౌకర్యార్థం రూ.10 వేలు విలువగల మైక్ సెట్‌ను సర్పంచ్ కందుల బాలచందర్ ఆధ్వర్యంలో పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణయ్య, ముదిగొండ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు కే.శాంతి, పాఠశాల హెచ్ఎం విజయ్, ఉపాధ్యాయులు రమేష్, రవికిరణ్ పాల్గొన్నారు.

## మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి

**టీ మీడియా, జనవరి 8, అమరావతీ బ్యూరో:**




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ముగిసింది.. పలు కీలక నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేబినెట్.. అయితే, కేబినెట్ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరు, పార్టీ వ్యవహారాల నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీ తర్వాత పార్టీ కార్యాలయానికి తరచూ తానే రావాల్సి వస్తోందని, అయినా ప్రజల నుంచి వచ్చే వినతులు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. నెలకు రెండు నుంచి మూడు సార్లు నేనే పార్టీ ఆఫీస్‌కు రావాల్సి వస్తోంది. అయినా వినతులు మాత్రం తగ్గడం లేదన్న సీఎం చంద్రబాబు.. ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత చొరవ చూపాలని సూచించారు.ఐదేళ్ల పాటు కష్టపడ్డ కార్యకర్తల పేర్ల జాబితాను అందించమని పలుమార్లు కోరినా.. ఇప్పటికీ జిల్లాల నుంచి పూర్తి వివరాలు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు.. ఎన్నిసార్లు అడిగినా.. పార్టీ కోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డ వారి పేర్లు ఇవ్వడం లేదు. ఈ నిర్లక్ష్యం సరైన పద్ధతి కాదు అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మాణం, పార్లమెంటు స్థాయి కమిటీల ఏర్పాటులోనూ మంత్రుల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని పేర్కొన్న చంద్రబాబు.. పార్లమెంటు స్థాయిలో కమిటీలు కూడా నేనే పూర్తి చేశాను. దీన్ని బట్టి ఆయా జిల్లాల మంత్రుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజా సమస్యలు, పార్టీ వ్యవహారాలు, కమిటీల ఏర్పాట్లలోనూ తానే ముందుండి పూర్తి చేయాల్సి రావడం చూస్తుంటే.. జిల్లా అధ్యక్షులు, జిల్లా మంత్రుల పనితీరు ఎలా ఉందో ప్రజలు, పార్టీ శ్రేణులు అంచనా వేసుకోవచ్చు అన్నారు సీఎం చంద్రబాబు.. మంత్రులు పార్టీ, ప్రజా సమస్యలపై సమానంగా దృష్టి పెట్టాలని ఆయన స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. పార్టీ శ్రేణుల వినతులు, కార్యకర్తల గుర్తింపు, ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, పార్టీ కోసం పని చేసిన వారికి న్యాయం చేయాలనే బాధ్యతను గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు హితవు పలికారు.

## ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం..

**• మంటలను ఆర్పివేసిన సిబ్బంది**

**టి మీడియా, జనవరి8, తిరుపతి :**

ఒడిస్సాలోని పూరీ నుంచి తిరుపతికి బయలు దేరిన ఎక్స్‌ప్రెస్‌రైలులో పెను ప్రమాదం తప్పింది. గురువారం ఉదయం ఎక్స్‌ప్రెస్ రైలు కాకినాడ జిల్లా పరిధిలోని తుని–అన్నవరం రైల్వే స్టేషన్ల మధ్య బీ5 బోగీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.



# రైతన్నలు ‘ఫార్మర్ రిజిస్ట్రీ’ చేసుకోండి

- **ఈ కార్డు ఉంటేనే**

**టి మీడియా, జనవరి8,హైదరాబాద్ బ్యూరో :**
ఎనిమిది నెలల కిందట ఫార్మర్? రిజిస్ట్రీ ప్రారంభమైంది. ఇది వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్? చేయాలన్న సంకల్పంతో కేంద్రం ప్రభుత్వం ఈ ప్రాజెక్టు చేపట్టింది. అయితే దీన్ని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్? రిజిస్ట్రీ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ తెలిపింది. రైతుల డిజిటల్? డేటా బేస్?, ఫార్మర్? రిజిస్ట్రీ ద్వారా రైతుల ఆధార్? నంబరు, భూమి, ఇతర వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి. దీనిలో రిజిస్ట్రీ అయిన రైతులకు మాత్రమే కేంద్రం నుంచి వచ్చే పథకాలైన, పీఎం కిసాన్?, పంటల బీమా తదితర పథకాలు వర్తించే అవకాశం ఉంటుంది. ఇందులో నమోదు కాని వారికి ఇవి వర్తించవు.

**ఫార్మర్? ఐడీ కేటాయింపు**

ప్రస్తుతం భూ యజమానులకు మాత్రమే ఫార్మర్? రిజిస్ట్రీ జరుగుతోంది. రైతు తనకున్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఫార్మర్? రిజిస్ట్రీ చేపడుతున్నారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు ఆధార్? సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐటీని కేటాయిస్తున్నారు. ముందుగా పీఎం కిసాన్? లబ్ధిదారులకు ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ల జారీ చేయడం జరుగుతుంది. ఆ తర్వాత మిగిలిన వారికి జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.

**లబ్ధి పొందాలంటే రిజిస్ట్రీ ఐడీ తప్పనిసరి**

రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు నేరుగా అన్నదాతలకు చేరాలనే ఆలోచనతో ప్రత్యేకంగా వారి కార్డులను




అందిస్తున్నారు. ప్రస్తుతం ప్రధాన మంత్రి కిసాన్ యోజన కింద లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ తప్పనిసరి అని అధికారులు తెలుపుతున్నారు. ఇంతే కాకుండా భవిష్యత్తులో ప్రభుత్వం అందించే పలు పథకాలకు ఈ కార్డును ప్రామాణికంగా తీసుకునేందుకు వీలుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు దీనికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడీ) పొందేందుకు రైతు ఆధార్‌తో పాటు భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్‌కు లింకు చేసిన మొబైల్ నెంబరు అవసరముంటుంది.

**ప్రయోజనాలు ఇవీ**

కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాలను సులభంగా పొందవచ్చుఅన్నదాత వివరాలు కచ్చితంగా నమోదైతే పారదర్శకత పెరుగుతుందిపీఎం కిసాన్? సహాయానికి ఫార్మర్? ఐడీ తప్పనిసరిరైతు బీమా రాయితీలు, రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయిఒకే ఐడీతో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుంది

స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయిఫార్మర్? రిజిస్ట్రీ చేయించుకున్నప్పుడు రైతుకు ఫార్మర్? ఐడీ ఇస్తారుభవిష్యత్? పథకాల ప్రయోజనాలు సులభంగా ఉంటాయి.

**అవసరమైన పత్రాలు :**

ఆధార్‌కార్డు నంబరు,భూమి పాస్ పుస్తకం,ఆధార్?కి లింకు ఉన్న మొబైల్? నెంబర్, రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రదేశాలు రైతు వేదికల్లోని వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఉచితంగా నమోదు చేసుకోవచ్చు.సమీపంలో మీ సేవా కేంద్రాల్లో రూ. 15 చెల్లించి ఫార్మర్? రిజిస్ట్రీ నమోదు చేసుకోవచ్చు,రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలి. సకాలంలో చేసుకోవటం ద్వారా పీఎం కిసాన్? నిధులు సైతం రైతుల అకౌంట్లో జమవుతాయి.”
– ధనసరి పుల్లయ్య, డీఏఓ, ఖమ్మం

**రైతు విశిష్ట గుర్తింపు నెంబర్**

ఆధార్?, ఆన్?లైన్? అడంగల్?లో పేరు సరిగ్గా ఉంటే వెంటనే 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఆన్?లైన్?లో పట్టదారు పేరు, ఆధార్?లో రైతు పేరు 80 శాతం సరిగా ఉంటే రిజిస్ట్రేషన్? ప్రక్రియ పూర్తై విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. 60–80 శాతం వరకు వివరాలు సరిగా ఉంటే దీనిని పరిశీలించేందుకు లాగిన్?కు వెళ్తుంది. వారు సరిగా ఉందని భావిస్తేనే రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

## ఎన్నికలొస్తున్నయ్.. ముగ్గుల పేరిట మహిళలకు డబ్బులు పంచండి’.

**టి మీడియా, జనవరి8, నర్సాపూర్:**
మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు కావాలంటే మహిళలకు ముగ్గులు వేసుకోడానికి డబ్బులు పంచాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నర్సాపూర్ పట్టణంలో గురువారం నిర్వహించిన మున్సిపల్ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునందన్ రావు కౌన్సిలర్ అభ్యర్థులకు పైసలు పంచండని సూచించారు. ఎన్నికల్లో ఓట్లు రావాలంటే పైసలు పంచండి. వచ్చేది సంక్రాంతి పండగ కాబట్టి మీరు పోటీ చేసే కాలనీలో వంద ఇండ్లను టార్గెట్ చేసి.. రూ.500, రూ.1,000 పంచి ఓటర్లను ప్రలోభ పెట్టాలని స్వయంగా ఎంపీ చెప్పడం గమనార్హం.ఎన్నికల్లో ఓట్లు రావాలంటే పైసలు పంచండి. వచ్చేది సంక్రాంతి పండగ కాబట్టి అభ్యర్థులు మీరు పోటీ చేసే కాలనీలో వంద ఇండ్లను టార్గెట్ చేసి.. ముగ్గులు వేసే మహిళల వద్దకు వెళ్లండి. వారికి రూ.500 ఇచ్చి జనవరి 10వ తేది నుండి 15వ తేది వరకు రంగులు కొనుక్కొని ముగ్గులు వేయాలని చెప్పండి. ఈ లెక్కన రూ.50 వేలు అవుతాయి. ఎన్నికల ముందురోజు రాత్రి పంచే డబ్బులంతా కూడా కావు’ అని ఎంపీ చెప్పడంతో అక్కడున్నవారంతా అవాక్కయ్యారు.మహిళలకు డబ్బులు పంచాక ఓ కండీషన్ పెట్టండి. ఇంటి ముందు వేసే ముగ్గులో ఓ కమలం పువ్వు వేసేలా చూడాలని వారికి చెప్పండి. అంటే.. ముగ్గులో మన పార్టీ జెండా రంగులైన కాషాయం, ఆకుపచ్చ ఉండేలా చూడాలి అని వారికి చెప్పండి. ప్రతి రోజు వారి ఇళ్ల మీదుగా వెళ్ళేవారు ఆ ముగ్గును చూస్తే కమలం పువ్వు కనపడుతుంది. తద్వారా వారి బుర్రలో సైకలాజికల్ వార్ మొదలవుతుంది. ఆ తర్వాత ఎన్నికల సమంయలో ఓటర్లు కమలం పువ్వు గుర్తుకు ఓటేస్తారు’ అని రఘునందన్ రావు తనమార్క్ రాజకీయాలను కౌన్సిలర్ పోటీకి సిద్ధమవుతున్న వారికి బోధించారు. అంతేకాదు ఇంకా ఓటర్లపైన ప్రేమ ఉంటే రంగులకు రూ.500 లకు బదులు రూ.1000 పంచాలని ఆయన సలహా ఇచ్చారు. ఎంపీ మాటలు విన్న బీజేపీ నాయకులు ‘ఇదేంటీ.. పైసలు పంచాలని ఓపెన్‌గా చెప్పేస్తున్నాడు’ అని ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. తాయిలాలకు లొంగి ఓటు వేయొద్దని చెప్పే ఓ ప్రజాప్రతినిధి ఇలా చెప్పడం ఏంటని పలువురు గుసగుసలాడుకున్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బీపీ, షుగర్ హెల్త్ క్యాంపు

**టి మీడియా, జనవరి8, ముదిగొండ**
ముదిగొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఉచిత బీపీ, షుగర్ హెల్త్ క్యాంపు గురువారం వెంకటాపురం గ్రామపంచాయతీ నందు ఏఎన్ఎం మమతా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సర్పంచ్ కందుల బాలచందర్ షుగర్, బీపీ టెస్టులు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఉచిత బీపీ, షుగర్ క్యాంపులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు బి.నాగలక్ష్మ, బి.రమణ, ఈ.సీతమ్మ, గ్రామస్తులు కట్ల బుచ్చిబాబు, వెంకయ్య పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో ఎయిర్ పోర్టు పనులు

(మొదటిపేజీ తరువాయి...)

భోగాపురం ఎయిర్ పోర్టు వరకు ఆరు లైన్ల రహదారి కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని అడిగాం.. మేం అడగటం వల్లే కేంద్రం శాంక్షన్ చేశామని స్వయంగా చెప్పారౌ రెండేళ్ల నుంచి ఇప్పటి వరకు చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోలేదు.. ఓవైపు ఎయిర్ పోర్టు పనులు పూర్తి అవుతుంటే రోడ్డు మీద మాత్రం ధ్యాస లేదని విమర్శించారు. కనీసం ఆ పని కూడా చేయలేదు.. కానీ చంద్రబాబు, ఆయన కేంద్రమంత్రి అంతా మేమే చేశాం అంటారు.. క్రెడిట్ విత్ ఔట్ కాంట్రిబ్యూషన్ అనేలా చంద్రబాబు మనస్తత్వం.. ఎవరో చేసిన దానికి క్రెడిట్ తన ఖాతాలో వేసుకోవడం చంద్రబాబుకు అలవాటే అని జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.

**మౌనంగా ఉండటం వల్ల తెలంగాణ ప్రాజెక్టులు**

.ఎస్ ఎల్‌బిసి ద్వారా 45 టీఎంసీలు తరలించే పనులు చేస్తున్నారు..777 అడుగుల నుంచే పవర్ హౌస్ ద్వారా 4 టీఎంసీల నీళ్లను తెలంగాణ ఖాళీ చేస్తుంది..నీళ్లు లేకుండా మనం ఇబ్బందులు పడుతున్నాం.

**శ్రీశైలం ఎప్పుడు నిండుతుంది**

చంద్రబాబు మౌనంగా ఉండటంతోనే శ్రీశైలం ఎగువ భాగంలో తెలంగాణ ప్రాజెక్టులు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వివాదంపై తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. శ్రీశైలం పూర్తి సామర్థ్యం 885 అడుగులు.. పోతిరెడ్డిపాడు నుంచి పూర్తి స్థాయిలో 44 వేల క్యూసెక్కుల నీరు కిందకు రావాలంటే 881 అడుగులు ఉంటే కానీ కిందకు రాదు.. 854 అడుగులకు తగ్గితే కేవలం 7 వేల క్యూసెక్కులు మాత్రమే వస్తాయి.. గడచిన 20 ఏళ్లలో కేవలం మూడు, నాలుగు సార్లు మాత్రమే కేటాయింపులకు సరిపడ్డా నీళ్లు కిందకు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో రాయలసీమ లిఫ్ట్ అవసరమైంది.. శ్రీశైలం లో 802 అడుగుల నుంచే నీళ్లు తోడుకుని వెళ్ళటానికి తెలంగాణ ప్రభుత్వం పనులు ప్రారంభించింది.. 800 అడుగుల లోపు ఉన్నా తీసుకెళ్ళడానికి పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు మొదలు పెట్టారని జగన్ పేర్కొన్నారురాయలసీమ లిఫ్ట్?ను ఆపించామని తెలంగాణ సీఎం అసెంబ్లీలో చెప్పారు.. చంద్రబాబు మాపై ఆరోపణలా..?అయితే, శ్రీశైలం ప్రాజెక్టులోకి నీళ్లు రాక ముందే జూరాల నుంచి పలు ప్రాజెక్టుల ద్వారా నీటిని తెలంగాణ తరలిస్తుందని మాజీ సీఎం జగన్ తెలిపారు. 777 అడుగుల నుంచి శ్రీశైలం ఎడమ వైపున ఉన్న పవర్ హౌస్ ద్వారా రోజుకు నాలుగు టీఎంసీల నీళ్లు ఖాళీ చేస్తున్నారు.. నీళ్లు లేక రాష్ట్ర ప్రజలు అల్లాడుతున్నారు.. లిఫ్ట్ ల ద్వారా, పవర్ హౌస్ ల ద్వారా రోజుకు 8 టీఎంసీల నీళ్లను తెలంగాణ సర్కార్ ఖాళీ చేస్తుంది.. తెలంగాణ కిందికి వదిలేస్తున్న నీటిని అడ్డుకోలేని పరిస్థితిలో మనం ఉన్నామని ఎద్దేవా చేశారు. అలాగే, నాగార్జున సాగర్ లెఫ్ట్ ఆపరేషన్స్ కూడా వాళ్ళ చేతుల్లోనే ఉన్నాయి.. మొన్నటి దాకా మన భూభాగంలో ఉన్న కుడి కాలువ ఆపరేషన్స్ కూడా వాళ్ళ చేతుల్లోకి వెళ్లిపోయాయి.. తెలంగాణలో ఎన్నికలు అయ్యాక మనం తిరిగి తీసుకున్నాం.. నాగార్జున సాగర్ కింద ఉన్న పులిచింతల ప్రాజెక్టు కుడి కాలువ కూడా వారి కిందనే ఉందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తేల్చి చెప్పారు.రాష్ట్ర విభజన తర్వాత ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు నోరు మెదపలేక అన్నీ వదిలేశారు అని మాజీ సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు మౌనంగా ఉండటం వల్ల శ్రీశైలం ఎగువ భాగంలో తెలంగాణ అనేక ప్రాజెక్టుల పనులు స్పీడ్ చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలోని ఏ ప్రాజెక్టుకు కూడా పర్యావరణ అనుమతులు లేవు.. మా హాయంలో ఆ పనులు ఆపాలని ఎన్జీటీ ఆదేశించినా పట్టించుకోలేదని తెలిపారు. ఎన్జీటీ తెలంగాణకు రూ. 920 కోట్ల జరిమానా కూడా విధించింది.. తెలంగాణ 777 అడుగుల నుంచి 850 అడుగులలోపు ఉన్నప్పుడే రోజుకు 8 టీఎంసీల నీళ్లు ఖాళీ చేస్తున్నారని ఆరోపించారు. 885 పూర్తి స్థాయి నీళ్లు అయితే 834 అడుగుల దగ్గర ఇక చిన్న లిఫ్ట్ ఉంది.. 794 దగ్గర ఒక లిఫ్ట్ అందుబాటులో ఉంది.. మనం రోజుకు 0.6 టీఎంసీ ల నీళ్లు మాత్రమే వాడుకోగలం.. ఈ రకంగా నీళ్లు వాడుతుంటే ఎప్పుడు నీళు వస్తాయి.. ఎప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు నిండుతుందని జగన్ ప్రశ్నించారు.

## మమతా బెనర్జీ కీలక ఫైల్స్ తొలగించారు

(మొదటిపేజీ తరువాయి...)

అంతరాయం కలిగిస్తున్నారని, బొగ్గు స్మగ్లింగ్ మనీలాండరింగ్‌లో పాలుపంచుకునన్న వారికి మద్దతు ఇస్తున్నారని ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ విషయంపై కోర్టు రేపు విచారణ జరిపే అవకాశం ఉందిఅయితే, ఈ దాడి రాజకీయ ప్రేరేపితమని, బీజేపీ, అమిత్ షా చేయించిందని మమతా బెనర్జీ ఆరోపించింది. మరోవైపు, ఈ సోదాలు సాక్ష్యధారాల ఆధారంగా జరిగాయని, ఏ రాజకీయ సంస్థను లక్ష్యంగా చేసుకోలేదని ఈడీ చెబుతోంది. ఈ దాడి సమయంలో ముఖ్యమైన పత్రాలు చోరీకి గురయ్యాయని ఆరోపిస్తూ ప్రతీక్ జైన్ కుటుంబం కూడా ఈడీపై పోలీసులకు ఫిర్యాదు చేసిందని పోలీసులు తెలిపారు. బెంగాల్ సీఎం, పోలీసులు వచ్చే వరకు సోదాలు శాంతియుతగా జరిగాయి. వారు వచ్చిన తర్వాత భౌతిక పత్రాలు, ఎలక్ట్రానిక్ సాక్ష్యలను బలవంతంగా తొలగించారని ఈడీ ఒక ప్రకటనలో పేర్కొంది. మమతా బెనర్జీ, ఆమె సిబ్బంది, రాష్ట్ర పోలీసులు ఈ చర్యలకు పాల్పడ్డారని, ఇది మనీలాండరింగ్ దర్యాప్తు, విచారణకు ఆటంకం కలిగిస్తోందని పేర్కొంది.ఈ సోదాలపై మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఎన్నికల వ్యూహాలను బీజేపీ దొంగిలసి?తోందని అన్నారు. మా పార్టీ డేటా, ల్యాప్‌టాప్, ఐఫోన్, ఎస్ఐఆర్ సహా పార్టీ ఎన్నికల వ్యూహాలను తీసుకున్నారని, వారు మా టాక్స్ పేపర్స్, బ్యాంక్ ఖాతాలను తీసుకున్నారని, ఇది నేరం కాదా? అని ప్రశ్నించారు. తాము న్యాయం కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. తాము సౌమ్యులం అని, మేము సంయమనం పాటిస్తామని, కానీ నాకు బాధ కలిగిస్తే, నేను మౌనంగా ఉండనని మమతా బహెచ్చరించారు.

## బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని కోర్టులకు బాంబు బెదిరింపులు

- **నిలిచిపోయిన న్యాయ సేవలు**



**టి మీడియా, జనవరి8, ఢిల్లీ బ్యూరో :**
బిహార్, ఒడిశా, ఛత్తీస్?గఢ్, హిమాచల్?ప్రదేశ్?లోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తులు కోర్టు ప్రాంగణంలో బాంబులు పెట్టామని బెదిరించడంతో భయాందోళనలు నెలకున్నాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు కోర్టు ప్రాంగణాల నుంచి జడ్జీలు, న్యాయవాదులు, ఇతర సిబ్బందిని ఖాళీ చేయించారు. అలాగే తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయా కోర్టుల్లోని సేవలు గురువారం నిలిచిపోయాయి. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన బెదిరింపులను సీరియస్?గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

**ఎల్‌టీఈఈ సభ్యుడి బెదిరింపు**

బిహార్?లోని పట్నా, అరారియా, గయా, కిషన్ గంజ్?లోని జిల్లా కోర్టులకు గురువారం బాంబు బెదిరింపులు వచ్చాయి. నిషేధిత ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్?టీటీఈ)లో సభ్యుడిగా చెప్పుకుంటున్న ఓ వ్యక్తి గురువారం ఉదయం ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులకు పాల్పడ్డాడు. మూడు ఆర్డీఎక్స్ ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైజ్ లను (ఐఈడీ) పేల్చుతామని బెదిరించాడు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షదారులు, ఉద్యోగులను కోర్టు ప్రాంగణాల నుంచి ఖాళీ చేయించి, క్షణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. దీంతో న్యాయసేవలు నిలిచిపోయాయి.
“బాంబు బెదిరింపు సమాచారం అందుకున్న వెంటనే మేము చర్యలు తీసుకున్నాం. పట్నా జిల్లా కోర్టు ప్రాంగణంలో అందర్ని ఖాళీ చేయించాం. మేము పేలుడు పదార్థాల కోసం వెతికాం. కానీ అక్కడ ఏమీ లభించలేదు. ఈ–మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులకు పాల్పడిన వారిని కనుక్కోవడానికి ప్రయత్నిస్తున్నాం.” అని పట్నా సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్ఎస్పీ) కార్తికేయ శర్మ తెలిపారు.

**ఈ- మెయిల్‌లో ఏముందంటే**

బిహార్ ప్రజలను కూలీలుగా తమిళనాడుకు పంపడం మానేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని బెదిరింపు మెయిల్?లో గుర్తు తెలియని వ్యక్తి బెదిరించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. “బిహార్ నుంచి వస్తున్న వలస కార్మికుల వల్ల తమిళనాడులోని స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే న్యాయమూర్తి గది, కోర్టు ఆవరణలో నాలుగు ఆర్డీఎక్స్ ఐఈడీలను అమర్చాం. ఈ ఆపరేషన్ పాకిస్థాన్ సీక్రెట్ సర్వీస్ ఐఎస్ఐ సహాయంతో నిర్వహిస్తున్నాం. బిహార్ కార్మికులను చెన్నైకి పంపడం మానేయాలి. లేదంటే ఆర్డీఎక్స్ పేలుళ్లు తమిళులందరి నుంచి వచ్చిన ఒక ప్రకటన అవుతుంది.” అని నిందితుడు ఈ మెయిల్ పేర్కొన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

**ఒడిశా హైకోర్టుకు బెదిరింపులు**

అలాగే ఒడిశా హైకోర్టు సహా ఆ రాష్ట్రంలోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయా కోర్టుల ప్రాంగణాన్ని పేల్చేస్తామని బెదిరింపుతో కూడిన ఈ–మెయిల్ వచ్చింది. ఈ విషయాన్ని సీరియస్?గా తీసుకున్న పోలీసులు క్షణ్ణంగా తనిఖీలు జరిపారు. ప్రస్తుతం హోం శాఖను తన వద్దే ఉంచుకున్న ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝి ఈ బెదిరింపులపై దర్యాప్తునకు ఆదేశించారు. నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ యోగేశ్ బహదూర్ ఖురానియాను ఆదేశించారు.అయితే ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు కోర్టు ప్రాంగణాల్లో తనిఖీలు చేపట్టారు. అలాగే అక్కడ మెరుగైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు ఒడిశా డీజీపీ ఖురానియా చెప్పారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికావొద్దని సూచించారు. శాంతి భద్రతలను కాపాడటంలో, దర్యాప్తునకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**చత్తీస్‌గఢ్ కోర్టులకు తప్పని బెదిరింపులు**

ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్, రాయ్?పుర్, బిలాస్?పుర్, రాజ్‌నందగావ్, ధమ్‌తరిలోని జిల్లా కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు కోర్టు భవనాల్లో క్షణ్ణంగా తనిఖీలు చేపట్టారు. గురువారం ఉదయం 8 గంటలకు కోర్టు ప్రాంగణాన్ని పేల్చివేస్తామని తమిళనాడు నుంచి గుర్తు తెలియని వ్యక్తి బెదిరించాడు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు డాగ్ స్క్వాడ్?లు, బాంబు నిర్వీర్య బృందాలతో కలిసి తనిఖీలు చేశారు. అయితే కోర్టు ప్రాంగణాల్లో ఎటువంటి పేలుడు సామగ్రి పోలీసులకు దొరకలేదు.

**హిమాచల్ హైకోర్టుకు బెదిరింపులు**

గురువారం ఉదయం హిమాచల్?ప్రదేశ్ హైకోర్టుకు ఈ–మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో పోలీసులు త్వరితగతిన స్పందించి తనిఖీలు చేపట్టారు. అలాగే బాంబు నిర్వీర్య బృందాలు కోర్టు ప్రాంగణాన్ని తనిఖీ చేశాయి. ఆర్డీఎక్స్?తో హైకోర్టు భవనాన్ని పేల్చివేస్తామని వచ్చిన బెదిరింపులపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టాలని రిజిస్ట్రార్ జనరల్ భూపేశ్ శర్మ పోలీసులను ఆదేశించారు. అయితే కోర్టు కార్యకలాపాలు యథవిథిగా కొనసాగాయి.

## మాకు నీటి పాఠాలు అవసరం లేదు

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**టీ మీడియా,జనవరి 8,చిన్నంబావి :**
కొల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి చిన్నంబావి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ రంజిత్, వార్డు మెంబర్స్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తిరిగి వస్తుందో.. రాదో తెలియదు. నేను కూడా గెలుస్తానో లేదో తెలియదు అని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్ లో గత ఏడాది చాలా స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు.కృష్ణారావును ఎట్టి పరిస్థితుల్లో గెలిపించబోమని కొల్లాపూర్ ప్రజలు మాత్రం ఇప్పటికే నిర్ణయించుకున్నారు. ఇదే కృష్ణారావు మా పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఎంత గొప్పగా మాట్లాడారో అందరికీ తెలుసాని, అట్లాంటిది రేవంత్ రెడ్డిని సంతృప్తి పరచడానికి



అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. తన మంత్రి పదవి కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డిని ఇంద్రుడు చంద్రుడు అంటున్నాడని, అవకాశవాదంతో కాంగ్రెస్ లోకి పోయిన నాయకుడు జూపల్లి కృష్ణారావు అని ఎద్దేవా చేశారు. మంత్రి అరాచకాలను ఎదుర్కొని మరి పంచాయతీ ఎన్నికల్లో కొల్లాపూర్ లో గట్టిగా గెలిచామని, కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పాలి అంటే మూడు ముక్కల్లో.. ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలు తప్ప చేసింది ఏమీ లేదని కేటీఆర్ వ్యంగ్యంగా మాట్లాడారు.ఒకవైపు ఆరు గ్యారెంటీలను ఎగవేస్తూ.. హైడ్రా వంటి అరాచక విధానాలతో ఇండ్లను కూల్చివేస్తూ.. చెక్ డాంలను పేల్చి వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని, చెక్ డాములు కట్టేచోట పేల్చివేతలకు పాల్పడుతున్న ఏకైక దరిద్రపుగొట్టు ప్రభుత్వం ప్రపంచంలో కాంగ్రెస్ ఒకటే ఉంటుందని మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్టును పండబెట్టి రైతులను ముఖ్యమంత్రి తొక్కుతున్నాడని, కేవలం తన పాత బాస్ కి కోపం వస్తుందని ఏకైక ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి పాలమూరును పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పారు.తెలంగాణలోని ఏ ప్రాంతం ఏ బేసిన్ లో ఉందో తెలవని ముఖ్యమంత్రితోని మాకు నీటి పాఠాలు అవసరం లేదని, రేవంత్ రెడ్డికి బాక్రానంగల్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని అని వ్యాఖ్యానించారు. నదుల గురించి నీళ్ల గురించి ప్రాజెక్టుల గురించి కనీస అవగాహన లేని రేవంత్ రెడ్డి కేసీఆర్ కి నీటి పాఠాలు చెప్తా అంటున్నాడు. కాంగ్రెస్ పార్టీ అరాచకాల నుంచి తెలంగాణను కాపాడుకోవాలి అంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, ఇందుకోసం పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రేపు రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో గట్టిగా కొట్లాడి గెలవాలని, రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి చాలా దారుణంగా తయారయిందన్నారు

## మేడారం జాతరకు వస్తాను

(మొదటిపేజీ తరువాయి...)

అతీతంగా భక్తుల కోరికలు తీర్చే తల్లుల జాతర మేడారమని చెప్పారు. ఈ మహాజాతరకు కేసీఆర్‌ను సతీసమేతంగా రావాలని ఆహ్వానించామని, తల్లుల బంగారం, పట్టు వస్త్రాలను కేసీఆర్ దంపతులకు బహుకరించి ఆహ్వానం పలికామని తెలిపారు. తమ ఆహ్వానాన్ని కేసీఆర్ స్వీకరించారని, జాతరకు వస్తానని ఆయన చెప్పినట్లు వెల్లడించారు. ఇది రాజకీయాలు మాట్లాడుకునే సమయం కాదని, రాష్ట్ర పండుగగా జాతరను ఎప్పటినుంచో నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.

**రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం**

కొండా సురేఖ మాట్లాడుతూ ఈ సారి మేడారం జాతరలో తాత్కాలిక ఏర్పాట్లకు తావు లేకుండా, శాశ్వత సౌకర్యాల కల్పనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వాటికి త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. 800 ఏళ్లుగా గిరిజనులు సమ్మక్కఉసారలమ్మలను కొలుస్తున్నారని, ప్రస్తుత ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్‌కు ఈ మహాజాతరకు రావాల్సిందిగా ఆహ్వానం అందజేశామని తెలిపారు.

**1996లోనే ఈ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తింపు**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క–సారలమ్మ జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర. 1996లోనే ఈ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించారు. భారతదేశంలో కుంభమేళా తర్వాత అత్యధికులు హాజరయ్యే జాతర ఇదే. అందుకే మేడారం రూపురేఖలను మార్చాలని నిర్ణయించి పునరుద్ధరణ పనులను చేపట్టింది తెలంగాణ ప్రభుత్వం. జాతర జరిగే ప్రతిసారిలా కాకుండా తాత్కాలిక పనులకు స్వస్తి పలికి మరో వందేళ్లయినా చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేపట్టారు.

**జనవరి 28 నుంచి 31 వరకు మేడారం జాతర**

ప్రతి ఏడు జరిగే మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను ఎప్పటిలా కాకుండా ఈసారి కొత్తగా, మరింత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఈ జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరగనుంది. దీనికి తెలంగాణతో పాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా.



## పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వండి

- **ఏసిపి చక్రపాణి**

**టీ మీడియా,జనవరి 8,ఉప్పల్:**
సంక్రాంతి పండుగకు స్వంత ఊర్లకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఉప్పల్ ఏసిపి చక్రపాణి అన్నారు. ఉప్పల్ ఏసీపీ కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్లేవారు తీసుకొస్తా జాగ్రత్తగా గురించి అవగాహన ఆటోను ఉప్పల్ ఇన్స్పెక్టర్ కె భాస్కర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు వెళ్లేవారు పోలీసులు సమాచార ఇవ్వడం వల్ల దొంగతనంల నివారణకు చెక్ పెట్టొచ్చు అన్నారు. ఇంట్లోనే విలువైన వస్తువులు నగదు పెట్టకుండా బ్యాంక్ లాకర్లులో భద్రపరచుకోవాలని ఆయన సూచించారు. ఇంటికి ఉన్న సీసీ కెమెరాల ను పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెల్లవారుజామున సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఇంటి ముందు ముగ్గులు వేసే మహిళలు ఆభరణాలు పట్ల జాగ్రత్త వహించాలని అనుమానస్పదంగా ఎవరైనా సంచరిస్తే 100 సమాచార ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిఐ రామలింగారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.